వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 05 నవంబర్ 2022

ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రాయితీ ఇప్పించండి

– దళిత రైతుల మొర...

ఓబులవారిపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:

ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ దళిత రైతులకు 10% జీఎస్టీ అం దరితో సమానంగా ఉంచడం వల్ల కొంత మంది పేద రైతులు డ్రిప్ సంబంధిం చిన డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నట్లు దళిత రైతులు ఆరోపిస్తున్నా రు. గత ప్రభుత్వంలో జీఎస్టీ తప్ప వంద శాతం దళిత రైతులకు సబ్సిడీ కింద డ్రిప్ పరికరాలు మంజూరు చేసేవారని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం హయాంలో 10%తో సహా జీఎస్టీ కూడా కట్టి డ్రిప్ పరికరాలు మంజూరు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంచి మనసుతో ఆలోచించి దళిత రైతులకు గత ప్రభుత్వం మాదిరే సబ్సిడీ ఇచ్చి దళితులకు జీఎస్టీ మినహాయించి ఉచితంగా డ్రిప్ సామగ్రిని మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ఈ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 38 పథకాలు రద్దు చేయడం జరిగిందని దళిత నాయకులు ఆరోపిస్తున్నారు.

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగయిన సేవలు

జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

సంబేపల్లె.నవంబర్ 04 ప్రభాతవార్త

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లె, దేవపట్ల, సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బంది వివరాలను అడిగి తెలు సుకున్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందిసస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. అందు బాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నరసింహులు, తహశీల్దార్ మహేశ్వరిభాయ్, ఇన్‌చార్జ్ ఈవోఆర్‌డి రవీంద్ర నాథ్, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగాధంలోనికి... ఆట స్థలం...

జిల్లా పరిషత్ పాఠశాల ఒకచోట
క్రీడామైదానం మరొకచోట
కూలిన ప్రహరీగోడలు... ముళ్లపొదలు
ఆ కార్యాలయానికే ఎంపిడిఒ పరిమితం
ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన బుట్టదాఖలే

ఆట స్థలం ముఖచిత్రం

నందలూరు, నవంబరు 4 ప్రభాతవార్త

నందలూరు మండల జిల్లా పరిషత్ క్రీడా మైదానం అగాధ స్థితిలోకి వెళ్లి పోయింది. 2007లో అప్పటి పార్లమెంట్ సభ్యులు అన్నయ్యగారి సాయిప్రతాప్ నిధులతో ఆక్రమణకు గురవుతున్న క్రీడా మైదానానికి ప్రహరీగోడను నిర్మించడం జరిగింది. నాటి నుండి నేటివరకు క్రీడా మైదానం వైపు తొంగి చూసిన నాయకులు కాని, అధికారులు కాని లేకపోవడం ఎంతో విచారకరం. మండలం మొత్తానికి సుమారు 6 ఎకరాల్లో ఉన్న క్రీడా మైదానం నేడు 2 ఎకరాలు కూడ లేకపోవడం గమనార్హం. 2007లో నిర్మించిన ప్రహరీగోడ, గేట్లు శిథిలావస్థకు చేరుకొన్నాయి. చాటాచోట్ల గోడలు కూడ కూలిపోవడం జరిగింది. వీటిపై ఎంపిడిఒకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చినా అవి బుట్టదాఖలే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని ఐకెపి ఎస్ నాయకులు పోతుగుంట మస్తానయ్య, వాకర్స్‌క్లబ్ సభ్యులు విమర్శిస్తున్నారు. జిల్లా పరిషత్ నిధులతో క్రీడా మైదానాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయా? లేక మంజూరైన నిధులు మాయమయ్యాయా అని యత్నిస్తున్నారు. సుమారు 12 సంవత్సరాలుగా క్రీడా మైదానంలో ఎటువంటి అభివృద్ధి లేదని ఎటు చూసినా అడవులను తలపించేవిధంగా కంపచెట్లు దర్శనమిస్తున్నాయని, వాటిని తమ సొంత నిధులతో తొలగించినప్పటికి తిరిగి మళ్లీ వస్తుండడం చాలా ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు అంటున్నారు. కడప క్రికెట్ అసోసియేషన్ వారు క్రికెట్ క్రీడాకారుల కోసం నెట్‌లను ఏర్పాటు చేసి పిల్లలకు సూచనలు ఇస్తున్నప్పటికి క్రీడామైదానం మొత్తం పిచ్చిమొక్కలు నిండిపోయి ఉండడంతో వారి సాధనకు మొగ్గు చూపలేకపోతున్నారని అంటున్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని క్రీడా మైదానంలో పడిపోయినటువంటి ప్రహరీగోడను నిర్మించేందుకు తోడ్పాటును అందించాలని క్రీడాకారులు, విద్యార్థులు తెలుపుతున్నారు. ఎంపిడిఒ ఈ ఆటస్థలంలో కనీస ఉపాదిహామీ కూలీలతో అయినా పెరిగిన కంపచెట్లు, పిచ్చి మొక్కలు చూపించాలని వాకర్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు కోరుతున్నారు.

టీడీపీ నేత ప్రవీణ్‌రెడ్డి బెయిల్‌కు అడ్డుపడుతున్న వైసీపీ నాయకులు

టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప కార్పొరేషన్, నవంబరు 4, ప్రభాతవార్త:

టీడీపీ నేత ప్రవీణ్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టడమే కాక, వైసీపీ నాయకుల ఒత్తిడి కారణంగా సీడీ ఫైల్ పంపడంలో జాప్యం చేస్తున్నారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీకి తెదేపా నాయకులు శ్రీనివాసులురెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనికరెడ్డి, ముక్తియార్ విద్యా సంస్థల అధినేత, టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకులు వి.ఎస్.ముక్తియార్‌లు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్‌రెడ్డి కేసు విషయంలో ఎస్పీని కోరామన్నారు. బెయిల్ పిటీషన్ దాఖలు చేసినా పోలీసులు కేసు వివరాలు అందించలేదన్నారు. పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించాలని కోరారు. కానీ ఈ కేసులో వైసీపీ నాయకులు చెప్పిన విధంగా వ్యవమరించడం సరైన విధానం కాదన్నారు. ప్రవీణ్‌కు బెయిల్ రాకుండా అడ్డుకొని వైసీపీ నేతలు రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు. పోలీసుల నుంచి సీడీ ఫైలు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు వారు వివరించారు. 20 రోజుల నుంచి కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న తెదేపా నేత ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పెట్టుకున్న బెయిల్ పిటీషన్ తిరస్కరించడంతో పిటీషన్ దాఖలు ఈనెల 9న విచారణ జరుగుతున్న నేపథ్యంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బెయిల్‌కు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కడప యువనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్‌నాథ్‌రెడ్డి, శివారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:

రూ.93.49 కోట్లతో మోడల్ నగర పంచాయతీగా తీర్చిదిద్దుతాం. నగర పంచాయతీ కార్యాలయంలో సాధారణ కౌన్సిలర్ల సమావేశంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నగర పంచాయతీ వాటర్ సరఫరాకు రూ.58. 28 కోట్లు, రోడ్లు, డ్రైన్స్‌కు రూ.18.60 కోట్లు, వర్షానికి దెబ్బతిన్న రెండు వంకలకు రూ.8 కోట్లు సెంటర్ డివైడర్స్, ఆర్చ్ నిర్మాణం కొరకు రూ.5.70కోట్లు, నగర పంచాయతీ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు రూ.3 కోట్లు, నగర పంచాయతీ అభివృద్ధి కొరకు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పలువురు కౌన్సిలర్లు తమ ప్రాంతాల్లో వారం రోజులుగా రావడం లేదని చెప్పడంతో సీఎండీ, ఎస్ఈ సంబం ధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.

వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి :

ఈ క్రమంలో క్రాస్ రోడ్డులోని చెప్పలి కూడలిలో సర్కిల్ ఏర్పాటు చేసి అక్కడ వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.

పొట్టిశ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు అభ్యంతరం :

ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చిస్తూ ఉండగా గ్రామ చావిడి వద్ద ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు గురించి కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తుండగా ఆ ప్రాంతం కైన్సిలర్ భర్త నరేంద్ర పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు వ్యతిరేకించారు. అక్కడ గ్రామ మొత్తానికి సుమారు 45 సంవత్సరాల నుంచి శ్రీ వినాయక చవితి పండగ ఘనంగా జరుపుకుంటూ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 9 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామని, పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు ససేమిరా ఒప్పుకునేది లేదన్నారు. పలు అభివృద్ధి పనులకు సహకరించి కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ రాజశేఖర్, వైస్‌ఛైర్మన్లు మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో ఇంటిపట్టాలు పంపిణీ

- అర్హులందరికి ఇళ్ల పట్టాలుః జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్
- ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు అన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యంః లోక్‌సభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి
-ఇళ్ల పట్టాలు పంపిణీ చారిత్రాత్మకంః ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి
-పేదవారి సొంతింటి కళ నెరవేరుస్తున్న సీఎంః జేసీ తమీమ్ అన్సారియా

పీలేరు, నవంబరు 4 ప్రభాతవార్తః

అర్హులందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంఎం ఫంక్షన్ హాలులో నవరత్నాలు పేదలందరికి ఇల్లు ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మరియు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ హాజరైయ్యారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మరియు సొంత ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ ధ్యేయమన్నారు. నవరత్నాలు పేదలందరికి ఇల్లు వితరణ కంలో భాగంగా పీలేరులో శుక్రవారం 2వేల మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు పథకం ద్వారా దాదాపు 35 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇవ్వడం చారిత్రాత్మక విషయం అన్నారు. పీలేరులో 8వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. గడప గడపలో ఇంటి కోసం వచ్చిన అర్జీలు తదితర వివిధ దశల్లో 6వేల ఇంటి పట్టాలు త్వరలో ఇస్తామన్నారు. బాదుగలో ఉన్న పేదవారి కష్టాలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టా ఇవ్వడంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేసిందన్నారు. దాదాపు 25 స్కీములు ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి నేరుగా లబ్దిదారుని ఖాతాలోకి రాష్ట్ర సీఎం ఆర్థికసాయం అందజేసిందన్నారు. పేద వాళ్లకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయన్నారు.

ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యంః

ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలన్నదేజగనన్న ప్రభుత్వ లక్ష్యం అని లోకసభ ప్యానల్ స్పీకర్ మరియు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి అన్నారు. మండలంలో వందల ఎకరాలలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశామన్నారు. పేదలందరికి 13వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. పారదర్శకంగా అర్హత ప్రామాణికంగా లబ్దిదారులకు స్థలం (మిగతా IIవ పేజీలో)

జగన్ పాలన దేశానికే ఆదర్శం -ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి టౌన్.నవంబర్ 04 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన భారతదేశానికి ఆదర్శవంతంగా కొనసాగుతోందని రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం 12వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయం వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ తీసుకొచ్చి ప్రజలకు పాలన చేరువలోకి తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే అర్హతే ఆధారంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడంలోను అభివృద్ధి పనులను చేపట్టడంలోను ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలోను ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలుస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు ఎలా ఉంది, అందరికి అందుతున్నాయా ప్రస్తుతం ప్రజల సమస్యలు ఏమున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వందశాతం సంక్షేమ పథకాలు పట్ల ప్రజలుకు అందుతున్నట్లు ఆయన తెలియజేశారు. నవరత్నాలు అమలు, నాడు నేడు పనులు ప్రభుత్వ భవనాల నిర్మాణం జగనన్న ఇళ్లు, ఎన్నికల హామీలో చెప్పినట్లు అమలు చేయడం ఒక చరిత్ర అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణాన్ని జిల్లా కేంద్రం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టణ అభివృద్ధికి వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయించడం హర్షనీయమని పట్టణ అభివృద్ధిలో రోజు రోజుకు మార్పులు కనబడుతున్నట్లు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలో వెలుస్తున్న 33 కెవి విద్యుత్ లైన్ తొలగించి ప్రత్యామ్నాం ఏర్పాట్లు చేయాలని విద్యుత్ అధికారులను శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. వీదులలో మద్యలో ఉన్న గేట్‌వాల్ చాంబర్స్‌ను తక్షణమే తొలగించి ప్రత్యామ్నా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే రెడ్డిస్ కాలనీ, బేతల్‌కాలనీ, వీధుల్లో కల్వర్టుల ఏర్పాటు కు ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, జెడ్పిటిసి, మున్సిపల్ కమీషనర్, వార్డు కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అసమర్ధపాలనపై నిప్పులు చెరిగిన రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 04 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి అసమర్ధపాలన పట్ల రా యచోటి నియోజకవ ర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మె ల్యే ఆర్.రమేష్‌కుమా ర్‌రెడ్డి నిప్పులు చెరిగా రు. రాయచోటి పట్టణం 13, 14 వార్డులలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో బాదుడే బాదుడు కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం జనాకర్షణ పథకాలు చేపట్టి శాశ్విత పథకాల ను గాలికివదిలారని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే పనులను ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, చెరువులు, కుంటలు, డ్యాంలు లాంటి పనులను ఈ మూడన్నర సంవత్సరంలో చేపట్టిన దాఖ లాలు లేవన్నారు. ప్రజలపై పెనుభారం మోపడం వైసిపి ప్రభుత్వం యొక్క లక్ష్యమని రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి అవినీతి, అక్రమాలు, అరాచకాలు, పెరిగిపోయాయని మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు వేదింపులు ఎక్కువయ్యాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఆకాశంలోకి వెళుతు న్నాయన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలందరు బంగాళాఖాతంలో కలపాలని రమేష్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజల్ విద్యుత్, చార్జీల పెంపు, చెత్తపన్ను, ఇంటి పన్ను, భూములు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు చేయడం వైసిపి ప్రభుత్వం అభివృద్ధా అన్నారు. కార్యక్రమంలో రమేష్‌కుమార్ రెడ్డి, వార్డులలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలు, ధరల పెంపుదలను వివరించి చెప్పడం వారిలో చైతన్యం తీసుకొస్తున్నారు. పలు చోట్ల ప్రజల సమస్యలను రమేష్‌రెడ్డి దగ్గర ఏకరువు పెడుతున్నారు. డ్రైనేజీలు స క్రమంగా లేవని, తాగునీరు సక్రమంగా అందడం లేదని ఆయనకు మహిళలు తెలియజేశారు. ప్రజలతో ఆయన మమేకమయ్యి ప్రతి చోట అందరిని చిరునవ్వు తో పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ బాదుడే బాదుడు కార్యక్రమం కొనసాగింది. వీధులలో దుకాణాల వద్ద, టీ హోటల్స్ దగ్గర ఉన్న ప్రజలతో పలకరిస్తూ వైసిపి ప్రభుత్వం అరాచకాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమం లో టీడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలిచెర్లకు మళ్ళీపూర్వవైభవం

పెద్దమండ్యం నవంబర్ 4 ప్రభాతవార్త

కలిచెర్లమౌలాకా పహాడ్‌కు మళ్ళీ పూర్వవైభవం రావడం చాలా ఆనందంగా ఉందని భక్తులు కొనియాడారు. గత 15సంవత్సరాలుగా వివా దంలో ఉన్న మౌలాకా పహాడ్ ఉరుసుకు ఆధ్యాత్మిక కార్యాక్రమాలకు నోచుకోలేదు. అప్పటి కలిచెర్ల గరువులైన ముఖ్తానేపీర్ ఆధ్వర్యంలో ఉరుసేషరీఫను ప్రతిఏటా అంగరంగ వైభవంగా నిర్వహించేవారు. ఆయన మరణానంతరం కొన్ని సంవత్సరాలుగా జరపక పోవడంతో భక్తులకు నిరాశే మిగిలింది. ప్రస్తుతం కడప గురువులైన మహమ్మద్ ఆరీఫులా హుస్సేనిగారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. చాలాకాలం తరువాత కలిచెర్ల ఉరుసు జరుగుతుండడంతో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని చదివింపులు మెక్కుబడులు తీర్చుకున్నారు.

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. శుక్రవారం పట్టణం లోని 17వ వార్డు దేవళం వీధిలో గడప గడపకు మన ప్రభుత్వ రాష్ట్ర ఖనిజ సంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాంతో కలసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవరత్న పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. వార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవ రత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉండి పథ కాలు పొందని వారు మళ్ళీ ధరఖాస్తు చేసుకుంటే నవరత్న పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మోమీన్ మెబిషిర, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్ అజాం, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి. రమణ, డిష్ రామ క్రిష్ణారెడ్డి, రామిశెట్టి శివయ్య, ఎంజి.రమణ, నాయకులు గిరిజా సాయిశేఖర్‌రెడ్డి, నరేంద్ర, రఫి, ఎస్ఎ.కరీముల్లా, ఇర్ఫాన్‌ఖాన్ పాల్గొన్నారు.

భారత్ జోడోయాత్రకు మదనపల్లె నాయకులు

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు చేపడుతున్న భారత్ జోడోయాత్రకు మదనపల్లె నుంచి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్ళారు. శుక్రవారం బెంగుళూరు బస్టాండులో మాజీ ఎమ్మెల్యే, పిసిసి ఉపాధ్యక్షులు షాజహాన్‌బాషా కార్యకర్తలు తరలివెళ్ళే బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఐక్యతను చాటుతూ కుల మతాలకు అతీతంగా భారత్‌జోడోయాత్రను ప్రారంభించిన రాహుల్‌గాంధీకి మద్దతుగా కాశ్మీరు వరకు ప్రయాణం చేయడానికి సొంత నిధులతో బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలనతో ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు షఫీర్, వేమయ్య, ఇంతియాజ్, రెడ్డిసాహెబ్, రాజేష్,రెడ్డిభూ, రఘుపతి పాల్గొన్నారు.

వైద్యరంగానికి సిఎం పెద్దపీట

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి పెద్దపీట వేశారని కొత్తవారిపల్లె సర్పంచ్ మహేష్ తెలిపారు. శుక్రవారం గ్రామంలో 104 వాహ నాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాదాన్యత ఇచ్చిందన్నారు. గ్రామాల్లోని ఇంటివద్దకె వెళ్ళి వైద్యచికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డిరాణి, డాక్టర్ సునిత, ఏఎన్ఎం రజని, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు సంబరాలు

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :

మదనపల్లెలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ నాయకులు బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. టిడిపి జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును మదన పల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని రమేష్‌కుచంద్రబాబు సూచించడంతో నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరిపారు. నిమ్మనపల్లె సర్కిల్‌లో టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్ పెద్దఎత్తున బాణసంచాపేల్చి స్వీట్లు పంచి పెట్టారు. బెంగుళూరు బస్టాండు, ఎన్‌టిఆర్ సర్కిల్‌లో కార్యకర్తలు సంబరాలు జరిపారు.

జ్యోతిరావు పూలే విగ్రహానికి సహకరించండి

మదనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :

పట్టణంలో మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్తాపకులు బోడెం రాజశేఖర్ కోరారు. శుక్ర వారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పూలే విగ్రహ ఏర్పాటుకు ఎంపి, ఎమ్మెల్యేలను పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. అనంతరం బిసిహక్కుల పోరాట సమితి నూతన కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయమోహన్, రామలింగా, బండి రామచంద్ర, వైవిశేఖర్‌నాయుడు, శంకర్, రెడ్డప్ప పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కురబలకోట, నవంబర్ 4 ప్రభాతవార్త:

టిడిపి తంబళ్ళపల్లె ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ మండలం లోని అంగళ్ళు వద్ద ఉన్న శ్రీ అఖండ మల్లేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్ల పల్లె ఇన్‌చార్జ్‌గా అధిష్టానం నియమించడంతో ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విశ్వం కళాశాల వద్ద జి.శంకర్‌యాదవ్‌కు పార్టీశ్రేణులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి రెడ్డిశేఖర్, చామంచి రెడ్డెప్ప, తిమ్మరాయుడు, గుత్తికొండ త్యాగరాజు, నారాయణ స్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

గుట్టపాళ్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం

కలికిరి, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండలంలోని గుట్టపాళ్యం పంచాయతీలో వైద్యాధికారులు కావ్య గంధం, డాక్టర్ అహ్మద్‌లు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అనారోగ్యంతో బాదపడుతున్న రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రమాదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

2025 తర్వాత ఎలక్ట్రికల్ వాహనాలదే హవా

కురబలకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త:

అంతర్జాతీయ స్థాయిలో 2025 తర్వాత ఎలక్రిక్టల్ వాహనాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తాయని ముఖ్య అతిథి అప్పర్ అహ్మద్ అన్నారు. శుక్ర వారం మిట్స్ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే కన్వన్షనల్‌బైక్ రెట్రో ఫిట్టింగ్ ఇంతో ఈవిపై స్కిల్ డెవలెప్‌మెంటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలియన్ల కొద్ది ఐసిఈ వాహనాలు ఆన్‌రోడ్డుతో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రీవీల్ మార్కెట్‌ను కలిగి ఉన్నదని తెలిపారు. భారతీయ మార్కెట్‌లో టూవీలర్, త్రీవీలర్ ఎలక్ట్రికల్ వాహనాలు ప్రజాధరన పొందుతున్నాయన్నారు. ఎలక్ట్రికల్ వాహనలు వాడడానికి మూడు ప్రధాన కారణాలను సాంకేతికంగా ఇంజన్ సామర్థ్యం దాదాపు 35శాతం, ఎలక్ట్రి కల్ మోటార్ శాతం 90నుంచి 92శాతం వరకు ఉంటుందన్నారు. ఎలక్ట్రి కల్ వాహనాల్లో ఇంజన్ స్తానంలో మోటార్లు ద్వారా అమర్చబడి ఉంటాయన్నారు. ఈ వాహనాల విద్యుత్ తీగల కోసం సోలార్ చార్జింగ్, బ్యాటరీ ఉంచుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్‌బాషా, చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, విభాగాదిపతి పవన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలతో భూమి స్వాధీనం

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త :

హైకోర్టు ఆదేశాలతో భూమి స్వాధీనం చేసుకొన్న సంఘటన మండలంలో చోటుచేసుకొంది. మండలంలోని చెంబకూరు పంచాయితీ కేంద్రంలో కాపురమ్ము మాకం వెంకటేష్‌కు సంబంధించిన కాప్పల్లి పంచాయితీలో 184/2 సర్వే నెంబర్‌లో సుమారు 3ఎకరా 93సెంట్లు భూమి ఉండేది. ఈ భూమిని అదే పంచాయితీలోని క్రిష్ణప్ప, నారాయణస్వామి, శేషాద్రి, రెడ్డెప్పలు స్వాధీనం చేసుకోవడంతో మాకం వెంకటేష్ హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టులో శుక్రవారం ఈ భూమి మాకం వెంకటేష్‌కు చెందుతుందని సదరు భూమిని స్వాధీన పరచాలని పోలీసులకు ఆదేశించారు. దీంతో వెంకటేష్ పోలీసుల సాయంతో భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

సిఎం సహాయనిధి కింది ఆర్థికసాయం

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీ దిగువ మెరుంపల్లిలో నివాసం ఉంటే శ్రీరాములు కుమార్తె శ్రీకన్యకు సిఎం సహాయనిధి కింద రూ.1.50లక్షల చెక్కును అందజేసినట్లు వైకాపా నాయకులు తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాఇల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఎంపిని కలసిన రామసముద్రం మండల నాయకుల ఆధ్వర్యంలో శ్రీకన్యకు ఈ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైఎస్ ఎంపిపి రమణారెడ్డి, వైసిపి కన్వీనర్ భాస్కర్‌గౌడు, సిహెచ్ ప్రకాష్, నందారెడ్డి, రాధారెడ్డి, గెవన్న పాల్గొన్నారు.

మూగవాడి పుండీశ్వరాలయంలో ఏకాదశి నోములు

రామసముద్రం, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండలంలోని మూగవాడి శ్రీ పుండీశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఏకాదశి నోములు వైభవంగా జరిగాయి. ఆలయంలో అర్చకులు నాగరాజు స్వామి, వైజయంతి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు ఆలయంలో ఏకాదశి నోములతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో కేదారేశ్వర స్వామివ్రతం భక్తులకు చదివి వినిపించారు. ప్రతి సోమవారం కార్తిక మాసంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి.

రబీ పంటల సాగుపై రైతులకు అవగాహన

కలికిరి, నవంబర్ 4 ప్రభాతవార్త :

మండలంలోని అద్దెవారిపల్లె గ్రామంలో శుక్రవారం ప్రజాప్రగతి స్వచ్ఛంద సంస్థ, వ్యవసాయ శాఖ సహకారంతో రాబోయే రబీపంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వాల్మీకిపురం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు కె.వాణిశ్రీ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపి సమీకృతి, సాగునీరు, పరివర్తన పథకం ద్వారా రైతులకు చేకూరే లబ్దిపై రైతులకు వివరించారు. వ్యవసాయ అధికారిణి జిఆర్.మమతారెడ్డి మాట్లాడుతూ ఈ పంట నమోదుపై ఇప్పటికే పంచాయితీల వారీగా పంట సాగు చేసిన రైతుల జాబితాను గ్రామసభల ద్వారా రైతు బరోసా కేంద్రాల్లో ప్రచురించడం జరిగిందన్నారు. ఎవరైనా రైతులకు సంబంధించి ఈ పంట నమోదుపై సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఐఐఏటిపి టీమ్‌లీడర్ దేవేంద్ర, రైతు బరోసా కేంద్రాల సిబ్బంది నవీన్. రైతులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో టిడిపి సంబరాలు

నిమ్మనపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త

నిమ్మనపల్లెలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ నాయకులు బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. టిడిపి జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని రమేష్‌కు చంద్రబాబు సూచించడంతో నిమ్మనపల్లె నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరిపారు.

తంబళ్ళపల్లెలో టిడిపి జెండా రెపరెపలాడాలి

టిడిపి ఇన్‌చార్జ్ శంకర్‌యాదవ్ పిలుపు

కురబలకోట, నవంబర్4 ప్రభాతవార్త

పార్ట శ్రేణులందరూ కలసికట్టుగా పనిచేసి తంబళ్ళపల్లెలో టిడిపిజెండాను ఎగురవేయాలని తంబళ్లపల్లె ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన కురబలకోట మండలంలో పర్యటించారు. ఇన్‌చార్జ్‌గా నియామకం కావడంతో తొలిసారిగా అఖండ మల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీని కార్యకర్తలు బలోపేతం చేసేందుకు సైనికుల్లా పనిచేసి రానున్న ఎన్నికల్లో టిడిపి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కురబలకోట బస్టాండులో టిడిపి జెండాను ఆయన ఎగురవేశారు. పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకొన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గ యువత అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కన్వీనర్ ఎల్లారెడ్డి, వైజిరమణ, రెడ్డిశేఖర్, డిఆర్. వెంకటరమణ, చామంచి రెడ్డెప్ప, సర్పంచ్ సురేంద్ర, సూరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

ఓబులవారిపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:

వాహనాలు నడిపే వాహన డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండడంతో పాటు వాహనాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ ఎనియమ నిబంధనలు పాటించాలని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని, భారీ వాహనాలు నడిపే వారు జాగ్రత్తలు పాటించి కొన్ని మలుపుల వద్ద అతి వేగాన్ని తగ్గించి వెళ్లాలని ఆయన సూచించారు. రెడ్డిపల్లెకట్ట, పుల్లంపేట మండలం నుంచి కుక్కలదొడ్డి వరకు డైంజర్ జోన్‌గా జాతీయ రహదారి ఉందని అందువల్ల డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు.

అనాథ వృద్ధ శవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వకీలుగారి బాల గురప్ప(70) అనే అనాథ వృద్దుడు అనారోగ్యంతో శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వృద్ధ శరణాలయం (ప్రొద్దు టూరు) నందు 3వ తేదీన చనిపోగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధ శరణాలయం వ్యవస్థాపకుడు సుబ్బారాయుడు మేఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు శుక్రవారం సంప్రదాయ బద్దంగా స్మశాన వాటికలో వారి అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్య క్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సల్మాన్, సుబ్బయ్య, సుబహాన్, విజయ్ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్దులకు సహాయం చేయదలచిన దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించవలసిందిగా వారు కోరారు. 9000879801, 8297253484

అంకితభావంతో పని చేయండి నారా లోకేష్

రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో తెలుగు దేశంపార్టీ పటిష్టతకు పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేసేలా స్ఫూర్తిని ఇవ్వాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో లోకేష్‌ను అన్నమయ్య జిల్లా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు గొల్లపూటి శివ నారాయణ చౌదరి, తెలుగుదేశంపార్టీ రాజం పేట మండల గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య కలిశారు. సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని వారు లోకేష్‌కు వివరించారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి అమానుషం

రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశంపార్టీ అధినేత నారా చంద్ర బాబునాయుడు కాన్వాయ్‌పై వైకాపా నేతలు దాడి చేయడం శోచణీయమని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. చంద్రబాబుపై దాడిని ఆయన ఖండించారు. ప్రతిపక్ష నేత పర్యటనలో ఇలా జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇలాంటి సంఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అ రాష్ట్రంలో జగన్ సర్కార్ అరాచక పాలనకు ప్రజలు చరమ గీతం పాడే సమయం ఎంతో దూరంలో లేదని పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం అర్ధరాత్రి అరెస్టులు, సిఐడి అధికారుల అరాచకాలు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత చింతకాయల అయన్నపాత్రుడిని కేవలం 2 సెంట్ల భూమి విషయంలో అర్ధరాత్రి అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అని ఆయన ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రలో వైకాపా భూకబ్జాలు, అరాచకాలను అయన్న బయట పెడుతుండడంతో చూసి ఓర్వలేక భయ పెట్టేందుకు అరెస్ట్‌లకు పాల్పడుతున్నారన్నారు. ఏదోక కేసులో ఇరికించి అరెస్ట్ చేసేందుకు జగన్‌సర్కార్ అటు పోలీసుశాఖను, ఇటు సిఐడిని వాడు కొంటుందని ధ్వజమెత్తారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో దూరంలో లేదని, ఇలాంటి సంఘటనలకు వైపాకా సర్కార్ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గిరిజన గ్రామాల్లో విద్యుత్తు ఏర్పాట్లు పూర్తి : జడ్‌పిటిసి

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని గిరి జన గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్తు లేని విషయాన్ని మాజీ సొసైటీ ప్రెసిడెంట్ పంజం వేణుగోపాల్‌రెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నంలు గ్రామాల్లోని విద్యుత్తు పనులను పరిశీలించి గ్రామాల్లో వేగవంతంగా విద్యుత్తును ఏర్పాటు చేయాలని వారు సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అన్నీ గిరిజనులు అనుభవిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌పేరు చెబితే గిరిజనుల్లో చెప్పరాని ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ అన్నారు. కార్యక్రమంలో వైసిపి గిరిజన నాయకుడు పాలెంకోట చంద్ర, వార్డు మెంబరు బుజ్జమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

సారా తయారీ మానితే ప్రభుత్వం వరాలు

ఎక్సైజ్ సిఐ కొత్తకోట మోహన్

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 4 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని సారా తయారీ చేస్తున్న వ్యక్తులు వారి పద్ధతులను మార్చుకొంటే కలెక్టర్, ఎక్సైజ్ ఎస్‌పి ఆదేశానుసారం వారికి ప్రభుత్వం జీవనబృతి కోసం 50 వేల రూపాయలను మంజూరు చేస్తున్నదని రైల్వేకోడూరు ఎక్సైజ్ సిఐ కొత్తకోట మోహన్ అన్నారు. శుక్రవారం ఆయన సిఐ కార్యాలయంలో బైండోవర్‌మేళా కార్యక్రమం ద్వారా రైల్వేకోడూరు నియోజక వర్గంలోని 19 మంది పాత నేరస్తు లను సారా ఇక చేయమని ప్రమాణ స్వీకారం చేసి తహశిల్దారు వద్ద బైండోవర్ చేశామని, భవిష్యత్తులో చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఎవరైనా సారా చేస్తున్నారని తెలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకొంటా మని హెచ్చరించారు. విధుల్లో రాజీ లేకుండా చట్టం తనపని తాను చేసుకొంటూ పోతుందని అన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించాలి

మండల ప్రత్యేకాధికారి నాగారాజు

గోపవరం,నవంబర్ 4

ప్రభాతవార్త;

మారుమూల గ్రామ ప్రజలకు కూడా ఆయా శాఖాధికారులు అందుబాటులో ఉంటూ వారికి ఉత్తమ సేవలందించాలని మండల ప్రత్యేకాదికారి ఎం నాగరాజు అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయపు సభాభవనంలో శుక్రవారం అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పదకాలను సద్వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు.ఎంపిడిఓ హరినారాయణ మాట్లాడుతూ ప్రజలకు అన్ని శాఖల అదికారులు సచివాలయంలోనే ఉన్నారన్నారు.ఎటువంటి అవసరం ఏర్పడినా స్థానికంగా ఉండే సచివాలయంలోనే సంప్రదించాలన్నారు.ఈఓపిఆర్‌డి హసీనా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సమావేశానికి సంబందిత అదికారులు అభివృద్దికి సంబందించిన నివేదికలతో హాజరు కావాలన్నారు.కార్యక్రమంలో సచివాలయానికి సంబందించిన అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వయసు పైబడిన వారు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి - డా॥ వివేకానంద రెడ్డి

బద్వేలు అర్బన్, నవంబరు 04

ప్రభాతవార్త :

వయసు పైబడిన వృద్ధులు ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని నెల్లూరు అపోలో హాస్పిటల్ కీళ్ళ మార్పిడి, ఆర్థోస్కోపిక్ మరియు వెన్నెముక శస్త్ర చికిత్స నిపుణులు డా॥ వివేకానందరెడ్డి అన్నారు. గురువారం వార్త విలేకరితో డా॥ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు సంభ వించినపుడు నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కీళ్ళ వాతం, వెన్నెముక, మోకాళ్ళ నొప్పులు, తుంటి ఎముక నొప్పులు, మోకాళ్ళ కీళ్ళ మార్పిడి, ఇతర కీళ్ళ సమస్యలు, నడుము నొప్పి, సయాటిక, మెడ నొప్పి, భుజం నొప్పి లాంటి సమస్యలు కలిగిన వారు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ నెల 6వ తారీఖున ఆదివారం బద్వేలు పట్టణంలోని నిర్వాణ హాస్పిటల్‌కు రావడం జరుగుతుందని, ఎవరైనా మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, భుజం నొప్పి లాంటి లక్షణాలు కలిగిన వారు పాత రిపోర్టు ఉంటే వెంట తీసుకొని నిర్వాణ హాస్పిటల్‌కు వస్తే వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు. కోవిడ్ తరువాత వచ్చే తుంటి కీళ్ళు అరుగుదలకు ప్రత్యేకంగా చూడబడుతుందన్నారు. మోకాళ్ళు, కీళ్ళ మార్పిడి, శస్త్ర చికిత్సలపై అపోలో హాస్ప

ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 4, ప్రభాతవార్త:

కడప ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కడప నగరంలోని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్ వైఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా కడప జిల్లాలోని వేంపల్లె దగ్గర జరిగిన పాదయాత్ర బహిరంగ సభలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు సంవత్సరాలల లోపు ఉక్కు ఫ్యాక్టరీ పూర్తి చేసి రాయలసీమ, కడప జిల్లాలోని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని, హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా శంకు స్థాపనకే పరిమితం కావడం చాలా సిగ్గుచేటని వారు వాపోయారు. మన జిల్లా వాసి సీఎం అయినా ఉక్కు పరిశ్రమ పూర్తి చేయ లేకపోవడం బాధా కరమన్నారు. ఉక్కు పరిశ్రమతో ప్రత్యక్షంగా 20వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ముందుకు సాగాలన్నారు. లేదంటే తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అప్రైజర్ల కమీషన్ పెంచాలని నిరసన

కడప ఏడురోడ్లు, నవంబరు 4, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఏపీజీబీలో పని చేస్తున్న అప్రైజర్లకు కమీషన్ పెంచా లని ఏపీజీబీ అప్రైజర్లు అన్ని బ్యాంకుల అప్రై జర్లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బ్యాంకు రీజనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వారికి మద్దతుగా ఆల్ బ్యాంక్ జ్యువల్ అప్రైజర్స్ పాల్గొని సంఘీభావం తెలిపారు. 2007లో నిర్ణయించిన జ్యువల్ అప్రైజర్ కమీ షన్లను తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. బంగారు రుణాల మంజూరుతో పాటు ప్రజలకు బ్యాంకు పురోగతికి జ్యువల్ అప్రైజర్లు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకు యాజమాన్యం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని ఏపీజీబీ ఆర్ఎం శ్రీదేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏపీజీబీ అప్రైజర్లు ఆల్ బ్యాంక్ అప్రైజర్లు పాల్గొన్నారు.

7న బండలాడుడు పోటీలు

దువ్వూరు, నవంబరు 4, ప్రభాతవార్త:

చింతకుంట గ్రామంలో వెలసిన మాబూ సుభహాన్ దర్గాలో 7వ తేదీ గార్మీ పండగ సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గార్మీ పండగను సోమవారం వైభవంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జెండా ఊరేగింపు ఉంటుందని, అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహిస్తారని పాల్గొని గెలుపొందిన వాటికి వరుసగా రూ.40, 30, 20, 10వేల బహుమతులు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఘర్షణ : ఇద్దరికి గాయాలు

దువ్వూరు, నవంబరు 4, ప్రభాతవార్త:

చిన్నబాకరాపురంలో సీలం నరసింహులు, మరో మహిళకు గాయా లయ్యా యి. వివరాలు.. గ్రామంలోని రస్తా వద్ద ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. ఇందులో కాంతారావు అనే వ్యక్తి మరో నలుగురు నరసింహులు, మహిళ ను గాయపరిచినట్లు ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేసీ రాజు తెలిపారు.

బైండవర్ మేళా కార్యక్రమం

పీలేరు, నవంబరు 4 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఎస్ఈబీ అడిషి నల్ ఎస్పీ రాజకమల్ ఆదేశాల మేరకు పీలేరు ఎస్ఈబీ పరిధిలో సారాయి కేసులో ఉన్న పాత ముద్దాయిలను మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సారాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈదినం బైండవర్ మేలా కార్యక్రమం నిర్వ హించి 12 మంది పాత ముద్దాయిలను పీలేరు తహశీల్దారు ముందు బైండవర్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు సుమారు 50 మందిని బైండవర్ చేశారు. ఎవరైనా సారాయి కాంచిన అమ్మిన, రవాణా చేసిన అక్రమంగా గంజాయిలాంటి మత్తు పదార్థాలు అమ్మిన కఠినమైన శిక్షలు విధించబడునని తెలియజేశారు.

కరోనాలో అపద్బాంధవుడు ఎస్ఇ

పీలేరు, నవంబరు 4 ప్రభాతవార్తః

యువజన సంఘాల ఆధ్వర్యంలో కరోనాతో మరణించిన 302 మందికి దహన సంస్కారాలు చేసి అందరికి ఆదర్శంగా నిలిచారని పుంగనూరు ఇరిగేషన్ ఏఈ రాయలబాబు రాజేంద్రప్రసాద్ సేవ లను యువజన సంఘాల నాయకులు కొని యాడారు. సందర్భంగా రాజం పేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద స్వామి చిత్ర పటాన్ని బహుకరించి సన్మానించారు. కరోనా సమయంలో రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్ తన మిత్రులతో కలసి కరోనా పోరాటంలో మేము సైతం అనే సంస్థను స్థాపించి కరో నాతో మతిచెందిన వారికి దహన సంస్కారాలు నిర్వ హించడం కరోనా బాధితు లకు ధైర్యం కలిగించడం, వారి ఇంటి వద్దకు భోజనాలు అందించడం కరోనాపై భయపడాల్సిన అవసరం లేదని ర్యాలీలు నిర్వహించడంలో రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్ చేసి సేవలను కొనియాడారు. యువజన సంఘం నాయకులు, ఐక్యవేదిక నాయకులు, నారా యణ, మాజీ జడ్పీటీసీ జయ రామచంద్రయ్య, రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మ న్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, వైస్ ఎంపీపీ ఎన్‌వి చలపతి, ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

రూ.5లక్షలు బంగారు, నగదు అపహరణ

మదనపల్లెక్రైం, నవంబర్ 4 ప్రభాతవార్త :

పట్టణంలోని రెడ్డీస్‌కాలీన ఎక్సటెన్షన్‌లో గురువారం రాత్రి కుటుంబసభ్యులు లేని ఇంటిలో తాళాలు పగలుకొట్టి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్ప డ్డారు. వన్‌టౌన్ పోలీసుల కథనం మేరకు రెడ్డీస్‌కాలనీకి చెందిన వెంకటశేషారెడ్డి టమోటా వ్యాపారం చేసేవాడు. స్వగ్రామం ములకలచెరువు మండలం సొంపా శ్యం పంచాయితీ బిల్లూరివాండ్లపల్లె ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు ఇటీవల స్వగ్రామానికి వెళ్ళారు. గురువారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగలు కొట్టి బీరువాలోని వస్తువులు చిందరబిందరగా పడి ఉండడంతో చోరీజరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలోని నగదు, నగలు సుమారు 5లక్షలు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఇన్‌చార్జ్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ హరిప్రసాద్‌లు స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీమ్ సిబ్బంది వేలిముద్రలు సేకరించారు.

కలిచెర్ల మౌలాకా పహాడ్ గంధం మహోత్సవం
హాజరైన మంత్రులు,ఎమ్మెల్యేలు

పెద్దమండ్యం నవంబర్ 4 ప్రభాతవార్త

పూర్వకాలంనుండి కలిచెర్లలో వెలసిన మౌలాకా పహాడ ఆద్యాత్మిక క్షేత్రం గంధం మహోత్సవంను శుక్రవారం కడప పీఠాది పతులు సయ్యద్ మహమ్మద్ ఆరిఫుల్లా హుస్సేని గంధం మహోత్సవంను నిర్వహించారు. వేలసంఖ్యలో భక్తులు పీఠాదిపతుల నడుమ విద్యుత్ కాంతుల వెలుగులో మేళతాళాలమధ్య, కలిచెర్ల కడప అమీన్‌పీర్‌దర్గా పీఠాదిపతి, ప్రెసిడెంట్ వెల్‌ఫేర్ సొసైటీవారి ఆధ్వర్యంలో గంధం నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటి సిఎంఅంజాద్ బాషా, ఛీప్‌విఫ్‌గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిమిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్ బాషా, ద్వారకనాథరెడ్డి హాజరయ్యారు. అనంతరం దర్గా వద్ద భక్తులకు భోజన వసతి కల్పించారు. ప్రముఖ గాయకలు చాంద్ ఖాదరీచే గొప్పఖవ్వాలి ఏర్పాటు చేశారు.

రాజధాని రాయలసీమకు అందని ద్రాక్ష పండ్లైంది
– రాష్ట్ర కార్యదర్శి ఎం.రవి శంకర్‌రెడ్డి

కడప ఏడురోడ్లు, నవంబరు 4, ప్రభాతవార్త:

రాయలసీమ ప్రాంతం రాజకీయ నాయకులు రాయలసీమను అనాదిగా చేస్తున్నారని రాజధాని రాయలసీమకు అందని ద్రాక్ష పండు అయ్యిందని శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమలో రాజధాని ఏర్పాటు చేయాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ కార్యా లయంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు మగ్బుల్ బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వైఎస్ఆర్ పార్టీ నాయకులు రాయలసీమ ఆత్మగౌరవ సభలని రాయలసీమలో మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని రాయలసీమను రాయలసీమ ప్రాంతాన్ని ఆత్మహత్యల అనాథ రాయల సీమగా తయారు చేయాలని నేటి పాలక రాజకీయ పార్టీలు చూస్తున్నారని ఆయన అన్నారు. శ్రీభాగ్ ఒప్పందానికి ప్రాధాన్యత లేక పోతే 1953లో ఆంధ్ర రాష్ట్రం రాజధానిగా కర్నూలును, హైకోర్టును గుంటూరులో ఎందుకు ఆ రోజు లలో ఏర్పాటు చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా రాయల సీమ వాసులు మేలుకొని రాయల సీమలో ఆత్మహత్యలు కరువులు, కాటకాలు నుంచి విముక్తి విమరక్తి పొందాలంటే శ్రీబాగవంతం బడిక ప్రకారం రాయల సీమలో రాజధాని ఏర్పాటు చేయాలని రాయలసీమ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సమా వేశంలో పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, సత్యసాయి జిల్లా కార్యదర్శి డా.నాగన్న, అనంతపురం జిల్లా కార్య దర్శి అక్బర్, కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, కడప జిల్లా కార్యదర్శి శేఖర్, ఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

కరీముల్లా సేవలు ప్రశంసనీయం

కడప ఏడురోడ్లు, నవంబరు 4, ప్రభాతవార్త:

రాయల్ కరీముల్లా సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా నెహ్రూ యువజన కేంద్రం అధికారి మణి కంఠ అన్నారు. శుక్రవారం ఆయన కరీ ముల్లాకు ప్రశంసా పత్రాన్నిచ్చి అభినం దించారు. ఆయన మాట్లాడుతూ కరీముల్లా యువతకు రక్తదానం గురించి అవ గాహన కల్పించడం వాల్‌ఒస్టర్లు ద్వారా ప్రచారం చేసే కార్యక్రమాలు నిర్వ హి స్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో సేవలు అందించారని ప్రశంసించారు.

నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కడప ఎడ్యుకేషన్, నవంబరు 4, ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ యొక్క ఉన్న లక్ష్యమని జిల్లా సమగ్ర శిక్ష పథక అధి కారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం ప్రొద్దుటూరులోని ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పీవో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి పీవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వీయ నైపుణ్యం సాధించడం ఎంతో అవసరమని, అందుకు తగిన విధంగా చదువు పట్ల బాగా ఆసక్తి పెంచుకోవాలని కోరారు. సమాజంలో అసమానతలను దూరం చేసేది విద్య మాత్రమేనని, ప్రతి విద్యార్థి సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. గురువు నేర్పిన సన్మార్గంలో విద్యార్థులు నడుచు కొని గొప్ప వ్యక్తులుగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ చదువుకోవడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చిన్నతనం నుంచి జయ పరాజయాలను ఎదుర్కొంటామని పరాజయాలను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ జీవితం ముందుకు సాగించాలని, ముఖ్యంగా విద్యార్థి దశలో మానసిక, శారీరక ఆరోగ్యం దృఢంగా ఉండాలని, ఇది ప్రతి ఒక్క రి జీవితంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుంచే సహాయ సహకారాలు అలవాటు చేసుకోవాలని స్నేహాభావం కలిగి ఉండా లన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సావిత్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అవేర్‌నెస్‌పై విద్యార్థులు ర్యాలీ

కడప క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త:

విజిలెన్స్ అవగాహన వారోత్స వా ల్లో భాగంగా శుక్రవారం జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ప్రాంతీ య విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు నగరంలో స్టేట్ గెస్ట్ హౌస్, కోటిరెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండు వరకు విజిలెన్స్ అవేర్‌నెస్ లో భాగంగా అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతి రహిత భారతదేశం అనే అంశంపై నారాయణ కాలేజీ, శ్రీచైతన్య కాలేజీ, గాయత్రీ కాలేజీల విద్యార్థులు దాదాపు 500 మంది ప్లకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు కింద తెలిపిన అంశాలపై నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గుర్వినియోగాన్ని అరి కడతామని, ఆహార పదార్థాల తయారీలో కల్తీలను అరికడదామని, పన్నులు, రుసుములను సక్రమంగా చెల్లిద్దాం ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ర్యాలీలో విజిలెన్స్ అధికారులైన ఇదుర్ బాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు లోకే శ్వర్‌రెడ్డి, డీఈ జి.శ్రీనివాసులు, బాలగంగాధర్‌రెడ్డి, ఏవో అశోక్‌కుమార్, ఏఈఈ కిరణ్‌మోహన్, ఏవో సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి రహిత భారతదేశం కోసం కృషి

కడప క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త:



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం పవర్ గ్రిడ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కడపలోని కాన్ఫరెన్స్ హాలులో పవర్ గ్రిడ్ కార్పొ రేషన్ అధికారులు, ఉద్యోగులకు విజి లెన్స్ అవేర్‌నెస్‌లో భాగంగా అభివృద్ధి చెందిన దేశం కోసం అవినీతి రహిత భారతదేశం అనే అంశంపై జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బి.ఉమామహేశ్వర్ సదస్సు నిర్వహిస్తూ దేశాభివృద్ధి, దేశ సమగ్రత, దేశ భద్రతలో భాగంగా ప్రతి పౌరుడు ఉద్యోగి నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పాలనలో పార దర్శకత లేకుండా, గుడ్ గవర్నెన్స్ అవినీతిని అంతమొందించడం తదితర అం శాలపై తన వంతు కృషి చేయాలని సందేశాన్నిచ్చారు. సదస్సులో ఎస్‌డీ సీఎస్ రావు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ స్టేషన్ ఇన్‌ఛార్జి బి.జనార్ధన్‌రావు, డీజీఎం కె.విజె.చౌదరి, డీజీఎం విజి లెన్స్ అధికారులైన ఇదుర్‌బాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్‌కుమార్, ఏఈఈ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన దాడిని ఖండించిన ఖాదర్‌బాషా

కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఉద్రిక్తత నెలకొంది. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఆయన కాన్వాయ్‌పై గుర్తు తెలియని వ్యక్తి రాయి విసరడం వైసీపీ పిరికిపంద చర్య అని కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా తీవ్రంగా ఖండించారు. దాడిలో చంద్రబాబు వ్యక్తిగత భద్రతా అధికారి మధుబాబుకు గాయాలయ్యాయి. పోలీసు ల భద్రత సరిగా లేకపోవడం వల్లే దాడి జరిగిందని మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా రౌడీలకు భయపడేది లేదని చెప్పారు.

తేనెటీగల దాడిలో మహిళలకు తీవ్రగాయాలు

కురబలకోట, నవంబర్ 4 ప్రభాతవార్త

కురబలకోట మండలంలో శుక్రవారం తేనెటీగల దాడిచేయడంతో ఇద్దరి మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. కురబలకోట మండలం ముదివేడుకుచెందిన రెడ్డెమ్మ(45) శాంతమ్మ(50)లు కూలిపనులు చేస్తుండేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామా నికి చెందిన ఓ వ్యక్తి పొలంలో కూలిపనుల నిమిత్తం వెళ్ళారు. ఈ క్రమంలో పనులు చేస్తుండగా తెనెటీగల గుంపు వచ్చి మహిళలపై దాడి చేశాయి. ఈ ఘటనలో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా
– జిల్లా తెదేపా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి

కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:

కమలాపురం నియోజకవర్గంలో అధి కారుల అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి ఆరోపించారు. ఇసుక రవాణాను అరికట్ టంలో అధికారులు పూర్తి వైఫల్యం చెందారని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆరోపించారు. ఈ సందర్భంగా వారు కమలాపురం టీడీపీ కార్యాలయంలో తెదేపా నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాపాడు మండలం వెదురూరు రెవెన్యూ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీ అక్రమా లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని రోజూ వందలాది లారీలు, ట్రాక్టర్లు, పెద్ద పెద్ద భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలించడాన్ని గమనించిన కమలాపురం తెదేపా నాయకులు 20 రోజుల క్రితం క్వారీని మీడియా వారితో కలిసి పరిశీలించడం జరిగింది. సంబంధిత మైనింగ్ శాఖాధికారులు కేటాయించిన చోట కాకుండా కమలాపురం మండలంలోని విభరా పురం, సంబటూరు రెవెన్యూ ప్రాంతంలో ఏడు నుంచి పది మీటర్ల లోతు వరకు ఇసుకను తవ్వి తరలిస్తు న్నారు. దానిని గమనించి కమలాపురం మండల తహసీ ల్దారుకు ఫిర్యాదు చేయగా తహసీల్దారు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడంతో క్వారీ నిర్వాహకులు మరింత దుర్మార్గంగా విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా ను, వారి ధన దాహానికి అడ్డూ అదుపు లేకుండా పోవడం చూసి నిన్నటి రోజున టీడీపీ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి క్వారీ దగ్గర నిరసన తెలియజేయాల్సి ఉండగా తెల్లవారు జామున 6 గంటల సమయంలో టీడీపీ నాయకులు పుత్తా ఎల్లారెడ్డి, రైతు నాయకులు ప్రభాకర్‌రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి చర్యలు కోరారు. కార్య క్రమంలో టీడీపీ నాయకులు నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రభు త్వ ఆసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా బీసీ ఉపా ధ్యక్షుడు గండి నారాయణ యాదవ్ శంకర్, గోపాల్ యాదవ్, కమలాపురం పట్టణ టీడీపీ నాయకుడు శ్రీను, ఐటీడీపీ నరసింహా పాల్గొన్నారు.

సంబటూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

కమలాపురం, నవంబరు 4, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కమలాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత సంబటూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ భాగంగా కమలా పురం ఎస్ఐ చిన్న పెద్దయ్య తన సిబ్బందితో కలిసి గ్రామంలో అణువణువు తనిఖీలు నిర్వ హించారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు

చిట్వేలి, నవంబరు 4 ప్రభాతవార్త

కార్తీక ఏకాదశి సందర్భంగా శ్రీ శ్యామలాంబ సమేత శ్రీ సోమేశ్వరాలయం శివాలయంలో ఆల య అర్చకులు సురేంద్రశర్మ, నాగపవన్‌శర్మల ఆధ్వర్యంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ మేరకు శుక్రవారం చిలుక ఏకాదశి సందర్భంగా వరదరాజస్వామికి ఏకవార రుద్రా భిషేకం, పంచ సుప్తాభిషేక, ఫల పంచామృత అభిషేకాలు, దూపదీప నైవేద్య మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఉసిరి చెట్టు కింద వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా పాత చిట్వేలిలోని శ్రీవీర భద్రస్వామి ఆలయంలోకి శ్రీభద్రకాళి అమ్మవారికి ఆలయ పూజారి మృత్యుం జయ కార్తీక ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అలంకరణ నిర్వహించి స్వామి అమ్మ వార్లకు దూప దీప నైవేద్యాలను సమర్పించారు. పెద్దఎత్తున భక్తులు దర్శించు కొన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం

రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త

విద్యుత్తు లైన్లు, 33కెవి ఫీడర్ల సమీపంలో చెట్లు తొలగించనున్న కారణంగా రాజంపేట డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిల్లో శనివారం విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో డిఇఇ ఎం.సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణపల్లె, రెడ్డిపల్లె, పుత్తనవారిపల్లె, దళవాయిపల్లె, చిన్నటరంపాడు, బెస్తపల్లె, కొండూరు, పెనగలూరు సబ్‌స్టేషన్ల పరిధిలో నిలిపి వేయబడుతుందన్నారు. వినియోగదారుడు విద్యుత్తు సమస్యకు సహకరించాలని కోరారు.

బాల్ బ్యాడ్మింటన్ టీంకు ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ఎంపిక

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 4, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో గురు వారం జరిగిన జేఎన్‌టీయూఏ ఇంటర్ యూనివర్శిటీ బాల్ బ్యాడ్మింటన్ టీం ఎంపికలలో ట్రైల్స్‌లో ఎస్ఆర్ఐటీ కళా శాల బీటెక్ 3వ సంవత్సరం విద్యార్థి జమీర్ పురుష విభాగంలో, బీటెక్ సీఎస్ఈ విద్యార్థి రూప మహిళా విభాగం జట్లకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. త్వరలో ఆల్ ఇండియా లెవెల్ పురుష విభాగంం మంగళూరు యూనివర్శిటీ బెంగళూరు, మహిళా విభాగం వారు బీఎస్ అబ్దుర్ రెహమాన్ క్రీసెంట్ చెన్నైలలో జరగనున్న పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల బృందం అభినందించారు.

మానవత్వం చాటుకున్నారు అప్సర్ ఖాన్

కడప ఏడురోడ్లు, నవంబరు 4, ప్రభాతవార్త:

నగరంలోని రవీంద్రనగర్‌లో నివాసముం టున్న ఆటో డ్రైవర్ వారి భాషకు అనారోగ్యం తో బాధపడుతున్న ఆయనకు రూ.5,116 ఆర్థిక సహాయం అందిం చారు. జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యం లో నగదు రూపంలో ఆయనకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎపేద వారికి సహాయం చేయడం ఎంతో పుణ్యమని మనం ఎంత ఖర్చు చేసినా అది పుణ్య కార్యాల్లో లిఖించబడుతుందన్నారు. ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం ఇతనికి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా న్యాయవిజ్ఞాన సదస్సులు

కడప లీగల్, నవంబరు 4, ప్రభాతవార్త:

జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాను సారంగా ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థ వారి సూచనల మేరకు స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్స రాల సందర్భంగా గత నెల 31 నుంచి నవంబరు 13వరకు న్యాయ విజ్ఞాన సదస్సులను జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత నిర్వహించారు. చెన్నూరు మండలంలో ఉన్న ప్రాంతాల్లో, కడప నగరంలోని పలు ప్రాంతాల్లో కలిపి జిల్లా వ్యాప్తంగా 442 ప్రాంతాల్లో న్యాయవిజ్ఞాన సదస్సులు, నిర్వహించి ప్రచార కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్లు, విద్యార్థులు, ఎన్‌జీఓలు, అంగన్ వాడీ టీచర్ల

వైభవంగా ప్రారంభమైన బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

బ్రహ్మంగారి మఠం, నవంబరు 04 ప్రభాతవార్త :

జగద్గురు త్రికాలజ్ఞాని శ్రీ మద్విరాట్ పోతులూరు వీర బ్రహ్మేంద్ర స్వామి 414వ జయంతి వేడుకలను దేవాదాయ శాఖ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, పూర్వపు మఠాధిపతి పెద్ద భార్య కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వామి, వీరంభట్లయ్యస్వామి, వీరభద్రయ్య స్వామి పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం వైభవంగా ప్రారంభించారు. భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞాన రచయితలను శ్రీ వీరధర్మజ సింహాసనాశీనులను అతిశ భక్తజనోద్ధారకులగు జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి కందిమల్లాయపుర శ్రీ వీరబ్రహ్మ క్షేత్రమున భక్త జన ద్రవ్య సహాయ సహకారములతో ప్రతి సంవత్సరము కార్తీక శుద్ధ ద్వాదశి రోజున బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు జరుపవలెనని పూర్వపు మఠాధిపతి శ్రీ వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి ఆదేశానుసారము స్వస్తి శ్రీ చంద్రమానేన శుభకృత్ నామ సంవత్సర కార్తీక శుద్ధ ఏకాదశి శుక్రవారం 4వ తేదీ నుండి కార్తీక శుద్ధ త్రయోదశి ఆదివారం 6వ తేదీ వరకు త్రయాహ్నిక దీక్షగా జరుగును. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి చతుర్థ శోత్తర చతుర్శహ (414) జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం మఠం యాజమాన్యం నిర్వహించడం పరిపాటి. శుక్రవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత శోత్ర పారాయణంతో ప్రారంభమై ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హరికథా కాలక్షేపం, వేద స్వస్తి, పంచసూక్త పారాయణం, దీక్షాబంధన అలంకారోత్సవం,బ్రహ్మంగారి జయంతిని పురస్కరించుకొని ఏడాదికి ఒక కలిశం చొప్పున ఈ ఏడాది (414) జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం జరుగనున్న కలిశోత్సవం కొరకు (414) కలశాలను సిద్ధం చేయడం జరిగింది. శనివారం రాత్రి 7-30 గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు మఠం యాజమాన్యం తెలిపారు.

చెస్ అంటే మైండ్‌గేమ్

అనంతపురం జెఎన్‌టియు స్పోర్ట్స్ సెక్రటరి జోగిరెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 4 ప్రభాతవార్త

చెస్ అంటే మైండ్ గేమ్ అని అనంతపురం జెఎన్‌టియు యూనివర్శిటి స్పోర్ట్స్ సెక్రటరి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్శిటీ స్థాయి చెస్ టీమ్ ఎంపిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెస్ అంటే మెదడుకు పని పెట్టడమేనన్నారు. ఎత్తుకు పైఎత్తులతో కూడిన ఆట చెస్ అన్నారు. యూనివర్శిటి స్థాయిలో ఓటీలకు మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఎస్ఎండి నారాయణ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. అయితే చెస్ మాత్రం మేధస్సుకు పని పెడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జి.నాగమణిలు పాల్గొన్నారు. పోటీల్లో రాణించిన విద్యార్థులను డిసెంబరు 15 నుంచి బెంగుళూరులో జరిగే సౌత్‌జోన్ చెస్ కాంఎటిషన్ పోటీల్లో బాలికలు, చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో జరిగే పోటీల్లో బాలురు పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ నాగముని తెలిపారు.

శ్రీభద్రకాళీ సమేత వీరభద్రాలయంలో రాహుకాల పూజలు

రాయచోటి టౌన్.నవంబర్ 04 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో శుక్రవారం ఘనంగా రాహుకాల పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ పోలంరెడ్డి విజయ ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కృష్ణయ్య స్వాములు వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో రాహుకాల పూజలను నిర్వహించారు. ఈ సదర్భంగా ఆలయ అర్చకులు రాహుకాల పూజలు విశిష్టత గురించి భక్తులకు తెలియజేసి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వేంపల్లె, నవంబరు 04, ప్రభాతవార్త :

వేంపల్లె, తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిట్టపల్లె ఎస్సీ కాలనీలో శుక్రవారం సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో దోమల నివారణకు పైరత్రం పిచికారి చేశారు. అలాగే ఫీవర్ సర్వే నిర్వహించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని పారబోయించారు. కొన్నిచోట్ల అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. జ్వరాలు వచ్చినట్లైతే వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. దోమ తెరలు వాడాలని సూచించారు. పులివెందుల ఏరియా హాస్పిటల్‌లో రక్తపరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం, సూపర్‌వైజరు వెంకట లక్షుమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగస్వర్ణమ్మ, ఆశ కార్యకర్త పార్వతి పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

పులివెందుల, నవంబరు 04, ప్రభాతవార్త :

అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ ప్రతినిధులు, సిబ్బంది శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పులివెందుల పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, కమీషనరు నరసింహారెడ్డి, మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు విజిలెన్స్ విభాగంపై అవగాహన వాటిని ఎదుర్కోవడానికి ఉన్న అవకాశాలకు సంబంధించి సిబ్బందికి తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలనుసారం ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి పనిచేస్తామని ప్రమాణం చేయించారు.

ప్రతి కార్డుదారుడికి బియ్యం తప్పనిసరిగా అందాలి

పులివెందుల రూరల్, నవంబరు 04, ప్రభాతవార్త :

ప్రతి రేషన్‌కార్డుదారుడికి రేషన్‌బియ్యం అందేలా రేషన్ వాహనదారులు కృషి చేయాలని రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని నగరిగుట్టలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడికి, వలసదారులకు రేషన్ అందేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ వీరారెడ్డి, రేషన్ మొబైల్ వాహన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజారోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి

బద్వేలు రూరల్, నవంబరు 04 ప్రభాతవార్త :70,71

ప్రజా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో స్థానిక తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నారు. నియోజకవర్గ పరిధిలో కాశినాయన మండలంలోని చెన్నవరం, కత్తెరగండ్ల గ్రామాలలో పర్యటించి వైద్య సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, బీపి, షుగర్, హిమో గ్లోబిన్, మూత్ర పరీక్ష, ఈసీజి పరీక్షలతో పాటు దోమ కాటు వ్యాధులపై జ్వరాల వల్ల బాధపడుతున్న వారిని వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. గ్రామాల్లో లారా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహిస్తూ జ్వరాల కేసులకు రక్త పూతలు తీసి సకాలంలో ల్యాబ్‌కు పంపించి మలేరియా నిర్ధారణ కాగానే వెంటనే ర్యాడికల్ ట్రీట్మెంట్ నిర్వహించాలని సూచించారు. అంతే కాకుండా ఏఎన్ఎంలు తమ పరిధిలోని గ్రామాలలో ప్రజా ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉంటూ వారికి అవసరమైన చికిత్సలు 104 వాహనం ద్వారా చికిత్సలు అందించాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాన్సెప్ట్ వైద్య సేవలు ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికీ అందే విధంగా చూడాలన్నారు. ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వర్తించాలే తప్ప నామమాత్రంగా నిర్వహిస్తే సహించేది లేదన్నారు. వర్షా కాలం సమయంలో దోమల లార్వా ఉత్పత్తి ఎక్కువై దోమకాటుకు గురై ప్రజలు జ్వరాల బారిన పడే అవకాశం ఉన్నందున ఫీవర్ సర్వేలు నిర్వహించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు పలు సూచనలు అందించాలని, నీరు నిల్వ ఉన్నచోట దోమలు ఉత్పత్తి కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గర్భవతులకు అవసరమైన చికిత్సలు సకాలంలో అందే విధంగా చూడాలని, చిన్నారులకు జలుబు, దగ్గు, జ్వరాలపై తల్లిదండ్రులకు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా సకాలంలో వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ విజయ్ కుమార్, డా॥ జ్యోత్స్న, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

దువ్వూరు, నవంబరు 4, ప్రభాతవార్త:

దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అలాగే సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.నాగరాజు అన్నారు. శుక్రవారం దువ్వూరు-2 సచివాలయ ఏరియాలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాంటెస్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధానం ద్వారా కుటుంబంలో ఎవరూ ఏ సమస్యతో బాధపడుతున్నారో అనే విషయంపై వైద్యులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. దీని ద్వారా 67 రకాల మందులు, 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని మెడికల్ మొబైల్ యూనిట్ ద్వారా అందే సేవల గురించి సమగ్రంగా వివరించారు. ఉప వైద్యాధికారి డా.ఖాదర్‌వలీ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి కుష్టు వ్యాధిపై సర్వే జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఆశా, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి స్పర్శ లేని పొడలు కలిగిన వారిని గుర్తించి ప్రాతమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తే అక్కడ వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. ప్రతి సచివాలయానికి 2 సార్లు ఫ్యామిలీ ఫిజీషియన్ కాంటెస్ట్ ఉంటుందని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఉమామహేశ్వర్ కుమార్, దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.షమీరా, లక్ష్మీకర్, మలేరియా అధికారి వెంకటరెడ్డి, దువ్వూరు వైద్యసిబ్బంది శివరామయ్య, ప్రసాద్, విజయ కుమారి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పక్కా గృహాలును వేగవంతం చేయండి

-అన్నమయ్య జిల్లా డిఆర్‌డిఏపీడి సత్యనారాయణ

రామాపురం.నవంబర్ 04 ప్రభాతవార్త

గృహాలను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా డిఆర్‌డిఏపిడి సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మూడు మండలాలకు సంబందించిన వెలుగు సిబ్బందికి జగనన్న పక్కా గృహాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు, లక్కిరెడ్డిపల్లె రామాపురం, మండలాలకు సంబందించిన మొత్తం 2077 పక్కా గృహాలుగాను, 688 పక్కా గృహాలు పూర్తి అయ్యాయని మిగిలిన గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు అలాగే జగనన్న చేదోడు కింద రామాపురం మండలంలో 350 మందికి, గాలివీడు మండలంలో 321, లక్కిరెడ్డిపల్లె మండలంలో 418 మందికి గాను ఒక్కొక్కరికి 30వేల రూపాయల చొప్పున 1089 మందికి జగనన్న చేదోడు కింద బ్యాంకుల్లో రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐబిడిపిఎం వేణుమాధవ్, మూడు మండలాల, వెలుగు ఏపిఎంలు రెడ్డెమ్మ, నిరంజన్, రెడ్డెయ్య, సీసీలు పాల్గొన్నారు.

టీచర్ లీలావతిని పరామర్శించిన రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి.నవంబర్ 04 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం కొత్తపేటలోని జగదాంబ సెంటర్ వీధిలో నివాసమున్న టీచర్ లీలావతిని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పరామర్శించారు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ నుంచి ఇంటికి వచ్చిన విషయం తెలిసి శుక్రవారం రమేష్ కుమార్ రెడ్డి లీలావతి ఇంటికి వెళ్లి పరామర్శించారు ప్రమాదం ఎలా జరిగింది ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉంది ఆర్థిక స్థితిగతులు కుటుంబ క్షేమ సమాచారాలు ఆమెను అడిగి తెలుసుకున్నారు ఈయన వెంట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

ప్రతి రైతు కష్టాన్ని అధికారులు గుర్తించండి

- మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి రైతుల అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి అధికారులు సైతం చేయూతనివ్వాలని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి సూచించారు. శుక్రవారం రేణుమాకులపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతుల సమస్యలపై ఆయన సుధీర్ఘ ప్రసంగం చేశారు. జగన్ ప్రభుత్వం రైతు చెంతకు ఆర్బీకేఈలను తెస్తే ఎమ్మెల్యే ప్రతి రైతుకు ట్రాన్స్‌ఫార్మర్లు అందించిన మహనీయుడని కొనియాడారు. నేడు ఆర్‌బీకేల ద్వారా రైతుకు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించడమే కాక అధికారులు మీ ఇంటి వద్దనే సలహాలు, సూచనలు ఇప్పించిన ఘనత మా ప్రభుత్వానిదే అన్నారు. ఈ సమీక్షలో సర్పంచ్ అలీ అహ్మద్, ఆర్‌బీకే డైరెక్టర్ రెడ్డప్పరెడ్డి, కార్యదర్శి శాకమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్‌లు బాధ్యతగా వ్యవహరించండి

-ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి అర్బన్.నవంబర్ 04 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గంలోని అంగన్‌వాడీ టీచర్‌లు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కోరారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఇటీవల రాయచోటి లక్కిరెడ్డిపల్లె ఐసిడిఎస్‌ల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలుగా ఎంపికయిన 23 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు ఐసిడిఎస్ అధికారులతో కలసి శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. తల్లిపాత్రను అంగన్‌వాడీ వర్కర్‌లు ఆయాలు పోషించాలన్నారు. చిన్నారులకు బాలింతలకు ఉత్తమసేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగా నియోజకవర్గానికి 42 అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరు చేయిస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె సిడిపివోలు శశికళ, పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఓటర్లు నమోదుకు ఈ నెల 7 చివరి తేది

-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.నవంబర్ 04 ప్రభాతవార్త

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు శాసనమండలి నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఓటు హక్కు నమోదుకు ఈనెల 7వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు మేరకు గ్రాడ్యుయేట్, టీచర్స్ నియోజకవర్గాలకు ఫారం 18 మరియు 19 ద్వారా జిల్లాలో ఓటర్ నమోదు కార్యక్రమం జరిగిందన్నారు. ఓటరుగా నమోదు కొరకు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా వ్యక్తిగతంగా కూడా దరఖాస్తు సమర్పించవచ్చునని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం చివరి తేదీ తర్వాత దరఖాస్తుల పరిష్కారం పిదప 23న ముసాయిదా డ్రాఫ్ట్ రోల్స్ ప్రచురించడం జరుగుతుందన్నారు. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితా అంశంపై అభ్యర్తనలు మరియు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు స్వీకరణ యొక్క చివరి తేదీ కొనసాగుతున్న ఎన్నికల జాబితా డి-నోవో తయారీ యొక్క ముగింపును సూచించదని, కమీషన్ ఆమోదించిన షెడ్యూల్ ప్రకారం క్లెయిమ్‌లు, అభ్యంతరాలను దాఖాలు చేసే సమయంలో ఫారం 18, 19 ని సమర్పించడం ద్వారా ఒక దరఖాస్తు దారు తనను తాను ఎలక్టోరల్ రోల్‌లో నమోదు చేసుకోవడానికి తగిన అవకాశాన్ని తగిన అవకాశాన్ని పొందుతారని కమీషన్‌చే స్పష్టం చేయబడిందన్నారు. అలాగే ఈ నెల 9న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా 2023 ప్రత్యేక ఓటర్లు జాబితా సారాంశ సవరణ అంశం, శాసనమండలి నియోజకవర్గంలో నమోదు పురోగతి, అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటర్లు జాబితాల ప్రచురణకు సంసిద్ధతలను సమీక్షించడానికి కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులు మరియు అసెంబ్లీ మరియు కౌన్సిల్ నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మేరకు ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు అందినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తులశమ్మకు విశేష పూజలు

బద్వేలు అర్బన్, నవంబరు 04 ప్రభాతవార్త :

కార్తీక మాసం ద్వాదాశిని పురస్కరించుకొని శుక్రవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాలలో తులశమ్మకు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ మరియు మహిళా మండలి స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా మహిళా మండలి కోశాధికారి దేవతి లలితతో పాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో వివిధ రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి సన్నిధిలో వడి బియ్యం వళ్ళింపు కార్యక్రమాన్ని పలువురు మహిళల చేతుల మీదుగా చేపట్టారు. కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గొంట్లా కుమారి, వల్లంకొండు శారద, మెంటా వెంకటలక్ష్మీ నారాయణమ్మ, కొండపల్లి నవ్య, యల్లనూరు పద్మ, వెంకటసుబ్బమ్మతో పాటు పలువురు మహిళా మండలి సభ్యులు, వర్తక సంఘం కమిటీసభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో కోటి దీపోత్సవాన్ని జయప్రదం చేయాలి

బద్వేలు అర్బన్, నవంబరు 04 ప్రభాతవార్త :

కార్తీక మాసం పౌర్ణమిని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో ఈ నెల 7వ తారీఖు సోమవారం కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పలువురు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, దర్శి సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో వారు మాట్లాడుతూ హిందువులకు పవిత్రమైన మాసం కార్తీక మాసం అని,ఈ మాసంలో కనక దుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం అమ్మవారికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కరోనా మహమ్మారి వలన గత 2 సంవత్సరాలలో ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలు నిర్వహించలేక పోయామని, కావున ఈ సంవత్సరం కార్తీక మాసంలో సోమవారం కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, కావున పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తాదులను దృష్టిలో పెట్టుకొని భక్తులకు అవసరమైన సౌకర్యాలను ముందుస్తుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శుక్రవారం ఆలయ పూజారి ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కనక దుర్గమ్మ అమ్మవారికి అభిషేకం,వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు ఆమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మోటకట్ల శివాలయంలో సినిమా సందడి

సంబేపల్లె.నవంబర్ 04 ప్రభాతవార్త

మండలంలోని మోటకట్ల వెంకట శివసాయి ఆలయంలో శుక్రవారం సినిమా సందడి నెలకొంది. భరత్ ఫిలిం ప్రొడక్షన్ వారి ఆధ్వర్యంలో పీజే సినిమా షూటింగ్ నిర్వహించారు. డైరెక్టర్ సంతోష్ ప్రొడ్యూసర్ దుర్గారావు, పురుషోత్తం, ఆలయంలో పలు సన్నివేశాలును చిత్రీకరించారు. హీరో భరత్ హీరోయిన్ సారాతో ఓ సన్నివేశంను చిత్రీకరించారు. సినిమా షూటింగ్ చూసేందుకు స్థానికలు వచ్చారు. సినిమా షూటింగ్ 80శాతం పూర్తి చేసినట్లు డైరెక్టర్ సంతోష్ తెలియ జేశారు. హైదరాబాద్ రాయచోటి వైజాగ్, హార్స్లీహిల్స్, మదనపల్లె ప్రాంతాలలో సినిమా చిత్రీకరణ చేపట్టినట్లు తెలియజేశారు.

మహామనిషికి ఘన నివాళి

కడప, నవంబర్ 04 ప్రభాతవార్త

కందుల గ్రూప్ విద్యాసంస్థల అధినేత,మాజీ ఎమ్మెల్సీ, కడప నియోజకవర్గ శాసనసభ్యులు, విద్యా, పారిశ్రామికవేత్త కీర్తి శేషులు కందుల శివానంద రెడ్డి గారి ద్వితీయ వర్ధంతిని కళాశాల కే ఎస్ఎన్ఆర్ ఘాట్ ప్రాంగణంలో నేడు అనగా 4 నవంబర్ 2022 వ తేదీన శుక్రవారం కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్, ట్రెజరరీ వారి సతీమణి కందుల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ నేడు మా మధ్య భౌతికంగా లేకపోయినా వారి యొక్క ఆశయాలను గుర్తు చేశారు. కళాశాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేశారని తెలియజేస్తూ తనయులు ముందుండి ప్రత్యేక చొరవతో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కే